తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
15 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

## మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని, అన్ని వర్గాల ప్రజలను పూర్తిస్థాయిలో మోసం చేస్తూ కాలం వెళ్లదీస్తుందని వీటిపై గ్రామస్థాయి నుండి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి బూత్ కమిటీల నిర్మాణం, ఇన్చార్జిల నియామకం చేపట్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతాంగం పూర్తిస్థాయిలో అచేతనాస్థితికి చేరుకుందని, సమయానికి అందాల్సిన ఎరువులు అందక రైతన్నల ఉసురు పోసుకుంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రానున్న బుధవారం నుండి శనివారం వరకు నాలుగు రోజులపాటు గ్రామాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, జానకి రామ్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ లో చేరిన మెప్మా ఆర్పీలు

❑ కండువాలు కప్పి సిఐటియులోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ❑ ఆర్పిలకు కనీస వేతనం అమలు చేయాలి



**భువనగిరి, సెప్టెంబర్ 14(జనంసాక్షి)** జిల్లాలో మున్సిపల్ కేంద్రాలలో పట్టణ పేదల నిర్మూలన సంస్థ (మెప్మా)లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ లు టి ఆర్ ఎస్ కే వి సంఘానికి రాజీనామా చేసి ఆదివారం రోజున పోరాటాల కేంద్రమైన సీఐటీయూ లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం ల సమక్షంలో పోచంపల్లి,ఆలేరు, మోత్కూరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల ఆర్ పి లు సీఐటీయూ లో చేరడం జరిగింది.ఆదివారం రోజున జిల్లా కేంద్రం భువనగిరి సీఐటీ యూ జిల్లా కార్యాలయంలో రామసాని వసంత, అన్నపూర్ణ ,పరమేశ్వరి అండాలు ఆధ్వర్యం లో సీఐటీయూ లో ఆర్ పి లు చేరడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీ యూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం లు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్నాము కనీస వేతనం ఇస్తామని మభ్య మాటలు చెప్పి సంఘాల్లో చేర్పించుకున్నారని 10 సంవత్సరాలు గడిచిన తర్వాత కార్మికులు కనువిప్పు కలిగి తిరిగి మాతృ సంస్థ అయిన సిఐటియులో చేరడం ద్వారా పోరాటాలకు బలం చేకూరు తుందని తెలియజేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాల ద్వారా హక్కులు ,వేతనాలు సాధించుకున్న చరిత్ర ఉన్నదని గుర్తు చేశారు.వీబీకే లుగా ఉన్నప్పుడు పోరాటాలు నిర్వహించింది ఇస్తున్న కొద్దిపాటి వేతనం కూడా నేటికి మూడు నెలలు కావస్తున్న ఇవ్వడం లేదని పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, కనీస గుర్తింపు కార్డ్ లేదని,డ్రెస్ కోడ్ కూడా లేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ లో రామసాని వసంత, అన్నపూర్ణ, పరమేశ్వరి, అండాలు ఆధ్వర్యం లో నాలుగు మున్సిపాలిటీల నుండి 50 మంది చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు మంగ వెంకటేష్, పరుషరాములు, సృజన,నవనీత, చంద్రిక, రాజేశ్వరి, సత్యవతి,చింతకింది వాణి, నాగమణి, సమ్మక్క, పద్మజ, సుజాత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మసీద్జ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట సెప్టెంబర్ 14,(జనంసాక్షి):** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన జామ మసీద్జ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణలిఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట సెప్టెంబర్ 14,(జనంసాక్షి):** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో జామియా మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ వారు మాజీ ఎమ్మెల్యే మెచ్చాకి శాలువాతో సత్కరించగా...మాజీ ఎమ్మెల్యే మెచ్చా అధ్యక్షులు మరియు సెక్రెటరీలను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట జామియా మసీద్ ను పునర్నిర్మాణం చేసుకొని నేడు ప్రారంభించుకోవడం శుభప్రదమైన మరియు చాలా సంతోషకరమైన విషయమని.అల్లాహ్ యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని అధికారం ఉన్నా లేకున్నా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు,మాజీ ఎం జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,ఉస్మాన్, రెహ్మాన్,అమీర్,తదితరులు ఉన్నారు.

# మండలానికి 80 మెట్రిక్ టన్నుల యూరియా

❍ మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత ❍ టోకెన్ సిస్టంతో సజావుగా యూరియా పంపిణీ
❍ యూరియాతోపాటు నానో యూరియా వాడితే మంచి ఫలితాలు




**తిరుమలగిరి(సాగర్) సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మండలానికి 80 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు అయిందని రైతులు యూరియా విషయంలో ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత తెలిపారు. ఈ 80 మెట్రిక్ టన్నుల యూరియాను మండల కేంద్రంలోని రైతు వేదిక, డొక్కల బాయి తండాలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకు టోకెన్ సిస్టం ద్వార పంపిణీ జరుగుతున్నదని, వచ్చే మూడు, నాలుగు రోజుల్లో మరికొంత యూరియా మండలానికి వస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రస్తుతం ఉన్న యూరియాను వాడుకోవాలని ,దీనితో పాటు నానో యూరియాను వాడితే అధిక ప్రయోజనం ఉంటుందని ఆమె రైతులకు సూచించారు.

# సంక్షేమములో కోదాడ ముందంజ

**కోదాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో కోదాడ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందంజలో ఉందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన 267 మంది లబ్ధిదారులకు87 లక్షల 78 వేల, 500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. రానున్న రోజులలో ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**ఖమ్మం, (జనం సాక్షి):**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐయూఎంఎల్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రూపాయి చెల్లించలేదని, కళాశాల యాజమాన్యాలకు ఇబ్బందిగా మారినందున వారు ప్రభుత్వంతో పోరాడటానికి సిద్ధమవుతున్నారని,భారీ బకాయిల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, పేద విద్యార్థులు మరియు యాజమాన్యం రోడ్డు ఎక్కే పరిస్థితి వచ్చిందని,ఈ నెల 15 వ తేదీ నుండి, కళాశాల యాజమాన్యం బందుకు పిలుపు ఇచ్చారని దీంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని,విద్యార్థులు ఫీజు రియంబర్స్ మెంట్ మీద ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని, విద్యార్థులకు కష్టాలను తీరుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్యార్థులను అష్ట కష్టాలు పెడుతుందని ఆయన అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు అందరూ కూడా ఫీజు రియంబర్స్ మెంట్ పథకం పై ఆధారపడి చదువుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న రూ.8,200 కోట్ల బకాయిలకు చెల్లించాలని మరియు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రెహ్మాన్, సర్వర్ పాషా సిటీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టేకులపల్లి గ్రంథాలయంలో బాధ్యతలు స్వీకరించిన నాగన్న



**టేకులపల్లి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
టేకులపల్లి గ్రంథాలయ పాలకుడుగా ఆర్ నాగన్న ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంపిటేషన్ పరీక్షలకు సిద్ధం కావడానికి నిరుద్యోగ యువతీ యువకులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డబ్బు లేని ఎంతోమంది పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులకు గ్రంథాలయాలలో పఠనం చేసి గొప్ప చదువులు చదివి, ఎంతోమంది ఉద్యోగాలు సాధించారన్నారు. పేదల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు దూర ప్రాంతాలకు వెళ్లి రూములు తీసుకొని వేలకు వేలు డబ్బు ఖర్చు చేసి అప్పులు పాలు కావద్దని, మన ఊరు మన గ్రంథాలయం కు తప్పకుండా సందర్శించి ఉపయోగించుకోవాలని కోరారు. పాఠకులకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ గ్రంథాలను సందర్శించి కావాల్సిన విలువైన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని మండలంలోని పుస్తక అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గుర్రం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 14(జనంసాక్షి):**
మండలంలోని చెర్వుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుర్రం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం జరిగింది. చెర్వుపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో నిర్వహించిన గుర్రం సుధాకర్ రెడ్డిదశ దినకర్మ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తిప్పర్తి మాజీ జడ్పిటిసి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిలు పాల్గొని సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం కలిగిన గుర్రం సుధాకర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మధ్యాహ్న భోజన కార్మికులపై వేదింపులు ఆపాలి సీఐటీయు

**టేకులపల్లి, సెప్టెంబర్ 14(జనంసాక్షి):**
మధ్యాహ్న భోజన కార్మికుల పై వేధింపులు బెదిరింపులు ఆపాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ సిఐటియు టేకులపల్లి మండల నాలుగో మహాసభ మండల కేంద్రంలో సిఐటియు ఆఫీసు నందు ఆదివారం జరిగింది. ఈ మహాసభలో వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని,బయట మార్కెట్లో గుడ్డు ఏడు ఎనిమిది రూపాయలు ఉంటే ప్రభుత్వం ఆరు రూపాయలు చెల్లిస్తుందని, ఎనిమిది తొమ్మిది పది తరగతుల పిల్లలకు గుడ్డు సరఫరా బిల్లులు ఇవ్వరని మధ్యాహ్న భోజన కార్మికులు ఎక్కడి నుండి తెచ్చి పెట్టాలని వారు ప్రశ్నించారు. అంగన్వాడీలో లాగా మధ్యాహ్న భోజన కార్మికులకు గ్యాస్, గుడ్లు, వంట సరుకులు, బియ్యం సరఫరా చేస్తే మధ్యాహ్న భోజన కార్మికులు చేయడానికి ఇబ్బంది ఏమీ లేదని, అలా కాక అన్ని వీళ్ళే తెచ్చుకోవాలని ప్రతిరోజు సాంబారు, కూర వేరేగా వండాలని,వారానికి 3గుడ్లు, వెజిటేబుల్ బిర్యానీ పెట్టాలని పాఠశాలల్లో వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణం దీనిపైన విధాన నిర్ణయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణి నాగలక్ష్మి పద్మ, రమణ మంగి సరిత కేస్లీ సమ్మక్క ,వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభ లో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సిఐటీయూ టేకులపల్లి మండల నూతన కమిటీ 17మంది తో ఎన్నిక కావడం జరిగింది. మండల అధ్యక్ష,కార్యదర్శులు గా ఈసం నాగలక్ష్మి, ఈసం రాణి, కోశాధికారీ గా పద్మ లు ఎన్నికైనారు.



# మహిళల సింధూరం చెరిపి దేశంతో క్రికెట్...? పహల్గామ్ రక్తదారులు మరిచారా...?

## మోడీజీ పాకిస్తాన్లో క్రికెట్ ఆడవద్దు
## శివ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్

**భువనగిరి, సెప్టెంబర్ 14(జనంసాక్షి)**
దుబాయ్ కేంద్రంగా జరుగుతున్న ఆసియా కప్లో భాగంగా భారత్ – పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ ఆడటం సిగ్గు చేటని, 'మహిళల సింధూరం చెరిపిన దేశంతో క్రికెట్ ఆడటం అన్యాయమని, పహల్గామ్ రక్తదారులు మరిచారా.? మోదీజీ అంటూ పాకిస్థాన్లో క్రికెట్ ఆడవద్దని శివ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఉద్ధవ్ బాలసాహెబ్ థాకరే పార్టీ) పూస శ్రీనివాస్ విమర్శించారు. ఉద్ధవ్ థాకరే ఆదేశానుసారం వెంకటేశ్ మార్గదర్శకములో ఆదివారం రోజున కేంద్ర, రాష్ట్ర పార్టీల శివసేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము స్థానిక బాబూ జగ్జివన్ రామ్ మాట్లాడినారు.చౌరస్తాలో పూస శ్రీనివాస్ ఉగ్రవాదులనుపెంచి పోషిస్తూ భారతదేశంలో ఆడుగడుగునా దేశ భక్తులను బాంబులతో భయపెడుతున్న పాకిస్థాన్తో క్రికెట్ ఆడటం దేశం లో మహిళలను, క్రీడాకారులను అవమాన పర్చినట్టుందని, అమిత్ షా కొడుకు కోసం, ఆర్థిక లావాదేవీల కోసం దేశాన్ని, దేశ గౌరవాన్ని పణంగా పెడుతున్నారని, జమ్మూకాశ్మీర్లోని పహల్గామ్ ఉగ్రవాదులు ఏప్రిల్ 22న వందలాది మంది మహిళల సింధూరాన్ని చెడిపిన దేశంతో క్రికెట్ ఆడటం అవసరమా..? "ఈ మ్యాచ్ని బహిష్కరణ చేయాలని పూస కోరినారు. ఈశ్రీనివాస్ కార్యక్రమంలోనమిలె శేఖర్, బసంతి నేశ్వర్, నల్లమాసు స్వామి, యాదమ్మ, శివ, నర్సింహకసరబోయిన భూపాల్ యాదవ్, వెంకటేష్, వంజగి కిషన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ అండగా నిలిచిన మాజీ మంత్రి ఆర్డీఆర్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
అందరికీ అండగా నిలిచిన నాయకులు మాజీ మంత్రి ఆర్డీఆర్ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ ప్లై ఓవర్ వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఆర్డీఆర్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలిచారన్నారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను, నాయకున్ని గుర్తించి అవకాశాలు కల్పించారన్నారు.అదే విధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో నల్లగొండ డాక్టర్స్ ఫౌండేషన్,రివర్ నిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





**గుర్రంపోడు:సెప్టెంబర్ 14(జనంసాక్షి)**
నల్లగొండ డాక్టర్స్ ఫౌండేషన్,రివర్ నిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్రంపోడు మండల చరిత్రలో అతిపెద్ద గుండె,మెదడు,గ్యాస్ట్రో లివర్, ఊపిరితిత్తులకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.సుమారు 400 మంది రోగులు హాజరయ్యారు.మెగా ఉచిత వైద్య శిబిరానికి హాజరైన రోగులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా ఈసీజీ, బీఎండి, నరాల పరీక్ష,షుగర్ పరీక్ష,లిఫిడ్ ప్రొఫైల్, కండరాల బలం అంచనా పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరానికి మండలంలోని రోగులు అధిక సంఖ్యలో హాజరైనందుకు రివర్ నిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ వీరారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ రెడ్డి(ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ వెంకటరెడ్డి (ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ సుధా రెడ్డి (డి ఎన్ బి జనరల్ మెడిసిన్) డాక్టర్ ఏ రాఘవేందర్ రెడ్డి( ఎండి పల్మనాలజీ) డాక్టర్ కే రవీందర్ రెడ్డి (ఇఎన్టి సర్జన్), డాక్టర్ హార్దిక్ సత్యవాన్ మోరే (ఎండి,డీ ఎం,కార్డియాలజీ) డాక్టర్ పాశం రాజేష్ రెడ్డి (ఎండి డిఎం న్యూరాలజీ) డాక్టర్ ఏ కీర్తి రెడ్డి (ఎం డి డీఎం గ్యాస్ట్రో ఎంటరాలజీ)లు రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. గుర్రంపోడు మండల కేంద్రంలో ఇంత పెద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన రివర్ నిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్స్ ఫౌండేషన్ వారికి మండల ప్రజల కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి,గుర్రంపోడు మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా, ఆర్ఎంపీ వైద్యుడు వద్దిరెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

### మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :**
మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో ఆదివారం మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ డి ఆర్ పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి మిఠాయిలు పంపీణీ చేశారు. ఈ సందర్బంగా సురేష్ రావు మాటాడుతు తమ నాయకుడు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు,మాజీ జడ్పీటీసీ పిన్నాని కోటేశ్వరరావు,భూక్య శివ నాయక్, బిట్టు వీరయ్య, రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శంగా నిలుస్తున్న భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సనాతన ధర్మ పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.సనాతన ధర్మ పరిరక్షణ అలయన్స్ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట దేవాలయాలు, ధార్మిక ఆధ్యాత్మిక సంఘాల ఐక్యవేదిక, స్వామీజీలు, పీఠాధిపతులు, గురూజీల సహకారంతో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను కొనియాడారు.ఈ సమావేశంలో పెద్ద ఎత్తున స్వామీజీలు, పీఠాధిపతులు, గురూజీలు, భక్త బృందాలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**చిలుకూరు,సెప్టెంబర్ 14(జనంసాక్షి):**



మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో తనం రవీందర్ రెడ్డి అనే వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఆదివారం ఉదయం తన వ్యవసాయ భూమి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం ప్రక్కన పొలం అతను వెళ్ళి చూడటంతో విగత జీవిగా పడి ఉండటంతో కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన ప్రకారం నూతన గృహ నిర్మాణ విషయంలో అప్పు ఇచ్చిన వారికి తిరిగి సొమ్ము ఇవ్వడం వాయిదా దగ్గర పడుతుండటంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతునికి భార్య,పిల్లలు కుమార్తె,కుమారుడు ఉన్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మాడ్గులపల్లి ఎఎస్ఐ జాఫర్ ఉద్యోగ విరమణ సన్మానించిన టియుడబ్ల్యూజే మండల కమిటీ

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 14(జనంసాక్షి):**
పోలీస్ శాఖలో గత 37 ఏళ్లుగా సుదీర్ఘ సేవలందించి ఉన్నత అధికారులతో పాటు సహచర ఉద్యోగులతో కలిసిమెలిసి పనిచేసే అందరి ఆధారాభిమానాలను చూరగొన్న మాడ్గులపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎండి జాఫర్ ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు ,లు ఎండి జాఫర్ ను పూలమాలవేసి సన్మానించి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చొరాచూపి ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను విస్తరించేందుకు విశేష కృషి చేసిన ఏఎస్ఐ ఎండి జాఫర్ సేవలుఅభినందనీయమ న్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పని సరి అయినప్పటికీ అందరితో కలివిడిగా మెలిగే జాఫర్ లాంటి వ్యక్తులు తన శేష జీవితాన్ని ప్రజా సేవకు వినియోగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ జాఫర్ కు టియుడబ్ల్యూజే మండల కమిటీ పక్షాన ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.



## భారీ వర్షానికి కూలిన పూరింటి మట్టి గోడలు

**కల్లూరుసెప్టెంబర్ 14(జనం సాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కు చెందిన తేళ్లూరి భాస్కరరావు పూరిల్లు శనివారం సాయంత్రంఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి ఇంటి ఆవరణ చుట్టూ వరద నీరు నిలిచి మట్టి గోడలు నాని కూలిపోయిన సంఘటన జరిగింది. గోడ కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణాపాయం తప్పింది. భారీ వర్షాలకు శాంతినగర్, అంబేద్కర్ నగర్, కప్పల బంధం రోడ్డు, ఖాన్ ఖాన్ పేట తదితర ప్రాంతాల్లోని పలు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక నీరు ఇళ్లల్లో చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు., అదేవిధంగా మట్టి గోడలు, గడ్డి ఇంటిలో నివాసం ఉంటూ అకాల వర్షానికి గోడ కూలి అవస్థలు పడుతున్న తేళ్లూరి భాస్కరరావు కు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు.



## దయనీయ పరిస్థితుల్లో గ్రామపంచాయతీల నిర్వహణ

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి, సెప్టెంబర్ 14 (జనం సాక్షి):**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం అత్యంత శోచనీయమని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ పాలన ముగిసి దాదాపు 18 నెలలు గడుస్తున్నా, కొత్త సర్పంచ్ ఎన్నికలపై ప్రభుత్వం దోబూచులాడుతోందని, స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇంతకాలం పాటు సర్పంచులు లేకపోవడం ఇదే తొలిసారని ఎద్దేవా చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు అందకపోవడం, చెత్తను తరలించడానికి ట్రాక్టర్లకు డీజిల్ లేకపోవడం పరిస్థితిని మరింత దయనీయంగా మార్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలపై దాడులు చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇకపై గ్రామాల్లో పరిస్థితి ఇలాగే కొన సాగితే ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమవుతారని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, లేనిపక్షంలో ప్రతిపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని డా. ర్యాకల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## గజాలపురం మాజీ సర్పంచ్ సింగం ముత్తయ్యకు పితృవియోగం

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**



మాడ్గులపల్లి మండలం గజాలపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సింగం ముత్తయ్య పెద్ద కుమారుడు సింగం యాదగిరి నల్ల గొండ పట్టణం పానగల్లు సమీపంలోని ఉదయ సముద్రం చెరువులో చేపల వేటకువెళ్లి ప్రమాదానికి గురై మృతి చెందడం జరిగింది. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , ఆదివారం మృతదేహాన్ని సందర్శించి యాదగిరి మృతదేహం పై పూల మాలవేసినివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యుసి జిల్లా ప్రెసిడెంట్ అంబటి సోమన్న, మాడ్గులపల్లి తాజామాజీ జడ్పిటిసి పులెంల సైదులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి ఉపాధ్యాయులే దిక్సూచి

## ప్రముఖ వైద్యులు ప్రమీల శ్రీపతి రెడ్డి ..



**కోదాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** కోదాడ టిపిటిఎల్ఎఫ్ డివిజన్ స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పట్టణ వైద్యురాలు ప్రమీల శ్రీపతి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ వైద్యులు రోగుల యొక్క అనారోగ్యాన్ని బాగు చేస్తూ ఆరోగ్యవంతులుగా తయారు చేస్తున్నారు. ఉపాధ్యాయులు కూడా సామాజిక రుగ్మతలను రూపుమాపుతూ విద్యార్థులను, యువతను బావి భారత పౌరులుగా తీర్చ దిద్దుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల మరియు కళాశాలల అధ్యాపకులు కృషి గొప్పదని, వారి సేవను గుర్తించి సన్మానించడం గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిపిటిఎల్ఎఫ్ పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులు మేనేజ్మెంట్లకు సహకరిస్తూ వారి సహాయ సహకారాలను పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాల కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషివల్లే ఎందరో విద్యార్థులు జీవితంలో స్థిరపడ్డారని వారికి తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాలని ఉద్దేశంతో టిపిటిఎల్ఎఫ్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాసరావు, టి పి టి ఎల్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రటరీ గరిడేపల్లి రమేష్, కోశాధికారి నాగమణి, కార్యవర్గ సభ్యులు రాజా మణికంఠ నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఈ నెల 16న కోదాడలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో జరిగే సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. ఆదివారం సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయం ధర్మబిక్షం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు కుటుంబంలో జన్మించిన సుధాకర్ రెడ్డి వారి వారసత్వంతో ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారని అన్నారు. 83 సంవత్సరాలు సంపూర్ణంగా జీవించిన ఆయన 2025 ఆగస్టు 22న భౌతికంగా మన నుంచి దూరమయ్యారని అన్నారు.కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు, విధానాలకు నీతి నిజాయితీగా చివర వరకు అంకితభావంతో పాటుపడిన మహానేత అని కొనియాడారు. చివరకు తన భౌతికాయాన్ని పరిశోధన నిమిత్తం అప్పగించారని అన్నారు.ఆయన విద్యార్థి, యువజన, రైతు,కార్మిక, పౌర హక్కుల నాయకుడిగా ఎన్నో బాధ్యతలు జాతీయ స్థాయిలో నిర్వహించారని కొనియాడారు.ఈ సంతాప సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, పట్టణ కార్యవర్గ సభ్యులు పెంద్ర కృష్ణ, నాయకులు వాడపల్లి వెంకన్న, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై గేదె మృతి



**కనగల్, సెప్టెంబర్ 14 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని ఎర్రోళ్ల బావి కాలనీకి చెందిన సింగం శ్రీనివాస్ అనే రైతు కు చెందినగేదె వ్యవసాయ పొలం గట్ల వద్ద మేత మేస్తున్న క్రమంలో అందుబాటులో ఉన్న ట్రాన్స్ఫ ఫారం సమీపంలోని ఎత్తువైరుకు తగిలి ప్రమాదవశాత్తు శాఖ గురై మృతి చెందింది. పాడి గేదె కావడంతో రైతు సింగం శ్రీనివాసు కుటుంబం శోకసముద్రంలో మునిగింది.

# 20న పెన్షన్ పెంపు కోసం డివిజన్ కేంద్రాల్లో నిరాహార దీక్ష

- వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి
- ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



**రామన్నపేట, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో ఎన్ పి ఆర్ డి గ్రామ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 20న జిల్లా వ్యాప్తంగా డివిజన్ కేంద్రాల్లో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసింది. కావున జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో నిరాహార దీక్షలు నిర్వహించేందుకు పిలుపునివ్వడం జరిగిందని, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, వికలాంగులకు విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం ఇండ్లు ఇచ్చి కట్టించాలని, స్థానిక సంస్థల్లో నామినేట్ పోస్టు అమలు చేయాలని, ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని, ఉపాధి అవకాశాల్లో వికలాంగులకు ఉపాధి కోసం బ్యాంకు ద్వారా ఎలాంటి షరతులు లేకుండా 100% సబ్సిడీతో ఐదు లక్షల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి గ్రామ అధ్యక్షులు జడల లక్ష్మణ్ గ్రామ కార్యదర్శి జెల్ల ఉప్పలయ్య కోశాధికారి ముసుకు తిరుమల రెడ్డి ఉపాధ్యక్షులు దేశపాక సైదులు, కంబాలపల్లి సైదులు సహాయక కార్యదర్శులు బండమీది ఎంకన్న, కలకోటి ధనమ్మ, సయ్యద్ కలీం, జలక సైదులు, జలక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ యూనిట్ అధ్యక్షులుగా ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి





**మిర్యాలగూడ,సెప్టెంబర్ 15(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ యూనిట్ అధ్యక్షుడిగా ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని, కార్యదర్శిగా ఉపేందర్ రెడ్డితో పాటు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, కార్యదర్శి శ్రీశైలం లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి అనంతరం పదవి విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడిన ఈ సంఘం ద్వారా మానసిక ప్రశాంతత కూడిన జీవన విధానంను అందించేందుకు కృషి చేస్తుందని వారు తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత సంభవించే ఆకస్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ సంక్షేమ సంఘం పనిచేస్తుందని తెలిపారు. మిర్యాలగూడ యూనిట్ కు, అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోశాధికారిగా రమేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా గుప్తా, ఉపాధ్యక్షుడిగా ఎడ్విన్, ఘని సంయుక్త కార్యదర్శిగా యూసుఫ్ అలీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సంపత్ ప్రచార కార్యదర్శిగా కృష్ణమూర్తిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## లక్ష్మీనరసింహ స్వామి వారికి వెండి తాంబూలం అందజేత



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో ప్రతిరోజు జరిగే శ్రీ స్వామివారి నిత్య కళ్యాణనికి తలంబ్రాలకు సుమారు ఒక లక్ష రూపాయలు విలువ చేసే వెండి తాంబాలన్నీ బూరుగడ్డ గ్రామానికి చెందిన యరగాని భిక్షంగౌడ్ సుజాత దంపతులు అందజేశారు. వారి కుమారులు యరగాని వేణు కుమార్, యరగాని సాయికుమార్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ చార్యులు, బదిరి నారాయణ చార్యులు, ఎంపీ లక్ష్మణరావు, శేషగిరిరావు, యరగాని కిరణ్ గౌడ్, కానుగు నరేష్, సిహెచ్.రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ ఈగల్ డిపార్ట్మెంట్ నుండి ప్రశంసా పత్రం అందుకున్న. వీరవెల్లి శ్రీలత

**నేరేడుచర్ల (జనంసాక్షి):** మాదకద్రవ్యాల వినియోగం పై జరిగే నష్టం పై విద్యార్థులకు అవగాహన సదస్సుల ద్వారా చైతన్యం కల్పించినందుకు నేరేడుచర్ల కు చెందిన వీరవల్లి శ్రీలతకు తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రశంసా పత్రానికి ఎంపిక చేయగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ వారు హైదరాబాదులో నిర్వహించినయాంటీ నార్కోటిక్స్ ( మాదకద్రవ్యాల పై అవగాహన) కార్యక్రమం అందుకున్నారు.మన దేశంలో యువత ఎక్కువగా ఉంటారు అలాంటి వారు మత్తుకు బానిసై తమ జీవితాలను అస్తవ్యస్తం చేసుకుంటున్నారు దాని నుండి ప్రతి ఒక్కరిని కాపాడుకోవడం కోసం సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉద్దేశంతో వీరవెల్లి శ్రీలత ఈ కార్యక్రమంలో హాజరై నందుకు మరియు స్థానిక విద్యాసంస్థలలో 14 మాదకద్రవ్యాల పై అవగాహన క్లాసులు కండక్ట్ చేసి నందుకుగాను తెలంగాణ ఈగల్ ఫోర్స్ సర్టిఫికెట్ ను హైదరాబాదులో కత్రియ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమాలలో ఇంపాక్ట్ ముఖ్య అతిథులు డి.ఎస్.పి సంతోష్ కుమార్, యాంటీనార్పొటిక్ ఇంచార్జ్ వీరమల్ల శ్రీధర్, ఇంపాక్ట్ అడ్వైజర్ శ్రీనివాస్ సోను, ఇంపాక్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రుడు, ఇంపాక్ట్ నేషనల్ ట్రైనర్ గా మమత, పలువురు ఇంపాక్ట్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం, నిబద్ధత, త్యాగనిరతి ప్రజలందరికీ ఎప్పటికీ స్ఫూర్తి నిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ లోని అమరుల స్తూపానికి నివాళులర్పించారు. నైజాం నవాబుల నిరంకుశ పాలన, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దేశ చరిత్రలోనే గొప్ప పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. 1946 నుండి 1951 వరకు సాయుధ పోరాటంలో ఎందరో కమ్యూనిస్టులు అమరులయ్యారు అన్నారు. త్యాగాలతోనే నేడు ప్రజలు స్వేచ్ఛ సమానత్వాన్ని అనుభవిస్తున్నారు. వారిని స్మరించుకోవడం నివాళులర్పించడం ప్రతి



ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను, దేవరం మల్లేశ్వరి, కొప్పోజు సూర్యనారాయణ, కందుల వెంకటేశ్వర్లు, సోమగాని కృష్ణ, దొంతగాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న, చెన్నగాని సైదులు, యల్లావుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ కు చిత్తశుద్ధి ఉంటే ఆసరా పెన్షన్లు వెంటనే పెంచాలి

## ○ఎంఆర్పిఎస్ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ మేడిశంకర్ మాదిగ

**మునుగోడు సెప్టెంబర్ 14 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కు చిత్తశుద్ధి ఉంటే వికలాంగుల, వితంతు,వృద్ధ,ఒంటరి మహిళల ఆసరా పెన్షన్ దారుల పెన్షన్ ను వెంటనే పెంచాలని మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ అన్నారు.మహా జననేత, వికలాంగుల, వృద్ధుల,వితంతువుల, ఒంటరి మహిళల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగల పిలుపుమేరకు చేయూత పెన్షన్ దారుల 2000 పెన్షన్ ను 4000 పెంచాలని, వికలాంగుల 4000 పెన్షన్ 6000 కు పెంచాలని నరాలు చచ్చుబడి కదలలేని వికలాంగులకు నెలకు 15000 పెన్షన్ ఇవ్వాలని ఇప్పటివరకు అర్హుల పెన్షన్ రానటువంటి వాళ్లకు వెంటనే పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన జరిగే ఎమ్మార్వో కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గ కేంద్రం నుండి చేయూత పెన్షన్దారులు, వికలాంగులు,చేనేత కార్మికులు,కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మార్వో కార్యాలయ ముట్టడి ని విజయవంతం చేయాలని మేడి శంకర్ మాదిగ పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పందుల వెంకన్న,పందుల లక్ష్మణ్,బోయపర్తి యాదయ్య, సింగపంగ నరేష్,మునుగోడు పట్టణ కేంద్రంలోని వృద్ధులు వితంతువులు, వికలాంగులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లంబాడీ ఆత్మగౌరవ మహా ర్యాలీని విజయం వంతం చేయాలి

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** ఈనెల 17న నియోజకవర్గ స్థాయి లో జరగనున్న లంబాడీ ఆత్మగౌరవ మహా ర్యాలీని పార్టీలకతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని లంబాడా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఈ సందర్భంగా నియోజకవర్గ లంబాడ జేఏసీ నాయకులు పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే తెలగం వెంకట్రావ్ ,, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం బాబురావు, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలంటూ సుప్రీం కోర్ట్ లో వేసిన పిటిషన్ కు వ్యతిరేకంగా, సింధు నాగరికత కాలం నుండే లంబాడీలను గిరిజనులు గా పేర్కొన్నారు. నిజాం కాలం లో లంబాడి లను ఎస్టీ జాబితా లో చేర్చారన్నారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీ లను తొలగించాలని రాజకీయ నిరుద్యోగులు అయినా కోయ, గోండు సామాజిక వర్గానికి చెందిన తెల్లం వెంకట్ రావు, సోయి లేని సోయం బాపూరావు లంబాడీలపై కుట్ర పన్నుతున్నారని అందుకనే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం అవివేకం మూర్ఖత్వమని అన్నారు. సుప్రీం కోర్ట్ లో వేసిన పిటిషన్ ను



వెంటనే ఉపసమహరించుకోవాలని లేదంటే ఖచ్చితంగా తెలంగాణా లో ఉన్న లంబాడ సామాజివర్గం ఈ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మలి దశ తెలంగాణా ఉద్యమకారుడు, గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది నగేష్ రాథోడ్, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుగులోత్ కృష్ణ నాయక్, మఠంపల్లి మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, గుగులోత్ డాక్టర్ మోహన్ రావు నాయక్, అజ్మీరా నాగరాజు నాయక్, శ్రీను నాయక్, భుక్యా బాలు నాయక్,గుగులోత్ సందీప్ నాయక్, భూక్యా చంద్రమౌళి,శంకర్ నాయక్, నాగు నాయక్, గుగులోత్ రాంబాబు నాయక్, నాగరాజు నాయక్, భాష్య నాయక్,సిపాయి నాయక్, దారవత్ నర్సింహా నాయక్, బాణావత్ నాగరాజు నాయక్, బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్, నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు (ఎస్) (జనంసాక్షి):** మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ సన్నిధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మరియు నాయకులు, కార్యకర్తల హర్ష ధ్వనాల మధ్య జన్మదిన వేడుకల నిర్వహించి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా దండు మైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వందలాది మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తంగేళ్ల లక్ష్మి,ఏ. ఎం. సి. డైరెక్టర్లు పచ్చిపాల వెంకన్న, గోపగాని వెంకన్న, గోగుల పద్మ, మండల నాయకులు ముస్కు రాంచంద్రారెడ్డి, పాండునాయక్, శిగ శ్రీను, మూల ఎల్లయ్య,బుడిగే లింగయ్య, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, గంపల శాంతయ్య, కోన అయోధ్య,ఫాయాజ్, గంగిరెడ్డి,కృష్ణ నాయక్, బిక్షమ్ నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గట్టికల్ లో మల్లన్న దేవుడి విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవాలు

**ఆత్మకూరు (ఎస్) (జనంసాక్షి):** మండల పరిధిలోని గట్టికల్లు శ్రీ లింగమంతుల స్వామి ఆలయం లో గత ఏడాది ప్రతిష్ఠించిన మల్లన్న దేవుడు, కేతమ్మ ,మేడలమ్మ, గంగాదేవి, చౌడమ్మ, ఎలమంచమ్మ విగ్రహాల కు ఆదివారం ప్రథమ వార్షికోత్సవం ఉత్సవాలు నిర్వహించారు. యాదవుల ఆరాధ్య దైవం అయిన లింగమంతుల స్వామి ఉత్సవాల సందర్భంగా గత ఏడాది యాదవులు మండలి, బయ్య, ఏర్పుల, వంశాల వారు ఈ విగ్రహాల నుప్రతిష్ఠించారు. ఆదివారం తెల్ల వారు జామున బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. విగ్రహాలు ప్రతిష్ఠించిన వారు ఇంటికో బోనం సమర్పించి బేరీలు, ఈర్ణం చప్పుళ్ళ తో ఉత్సాహంగా నిర్వహించారు.

# ఇంటర్ డిస్టిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థి మత్యగిరి ఎంపిక



**రామన్నపేట, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి మెడబోయిన మత్యగిరి అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని ఇంటర్ డిస్టిక్ట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. మొదట మండల స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికై, 13న వలిగొండ మండలం పులిగిల్ల లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మత్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్ డిస్టిక్ట్ లెవెల్ కబడ్డీ పోటీలకు ఎంపికైన మత్యగిరిని, పాఠశాల పిఈటీ ప్రవీణ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో పాటు ఉపాధ్యాయులు రషీద్,మురళి, మల్లేష్, శ్రీనివాస్, ఆలీం, పూనం, ఉమారాణి, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, లావణ్య, ఫరియా, వినోద, విజయలక్ష్మి, శ్రావణి, మమత, కరుణ, చైతన్య, మాధవి, శైలజ తదితరులు అభినందించారు.